విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 1 | **బాలకాండ**<br>• వాల్మీకి సందేహం, నారదుడు సంక్షిప్త కథగా రామాయణాన్ని చెప్పటం. వాల్మీకి అయత్నంగా వాక్యం చెప్పటం, బ్రహ్మ రాక, ఆదేశం, వాల్మీకి రచనా శ్రీకారం అయోధ్యానగరం వర్ణన దేవతలకు "విష్ణువు మానవునిగ జన్మిస్తానని" వరం ఇవ్వటం. పుత్రకామేష్ఠయజ్ఞం, రామలక్ష్మభరతశత్రుఘ్నాల జననం, విశ్వామిత్రనిరాక, యాగరక్షణకు రామలక్ష్మణులు మని వెంట పయనించటం గురుసేవ, అప్రమత్తత, తాటక సంహారం మారీచ, సుబావుల గర్వమణచటం, రామలక్ష్మణులను విశ్వామిత్రుడు మిధిలకు తీసుకువెళ్ళటం | | • వాల్మీకి పూర్వవృత్తాంతం, పాఠ్యగ్రంథం క్యూఆర్‌డోచ్, యూట్యూబ్ ముఖ్య విషయాలు తెలియజేటం. జిజ్ఞాస వలని లాభం. వాల్మీకి జిజ్ఞాస, షోడశగుణాలు కల రామ వృత్తాంతం, సంక్షిప్తంగా వాల్మీకి అయత్నముగ శ్లోకం రచించడం. బ్రహ్మను వాల్మీకి గౌరవించటం, బ్రహ్మ వాక్కు ఆదేశం. రామాయణ రచనకు వాల్మీకి పూనుకొనటం అయోధ్య నగర వర్ణన.<br>• దశరథ మహారాజు ఋష్యశృంగునిచే పుత్రకామేష్ఠియాగాన్ని ప్రారంభింపజేయటం, దేవతలు తమ గోడును త్రిమూర్తులకు చెప్పటం విష్ణువు అభయమివ్వటం.<br>• పుత్రకామేష్ఠయాగంలో నుండి దివ్యపురుషుడు వచ్చిన ఇచ్చిన పాయసం కౌసల్యా, సమిత్ర, కైకేయిలు స్వీకరించి రామలక్ష్మణభరత శత్రుఘ్నులకు తల్లులు కావడం. | • క్షుణ్ణపఠనం చేస్తారు. పాత్రలను వివరించగలుగును రాముడు, విశ్వామిత్రుడు, లక్ష్మణుడు, కథగా చెప్పగలుగుతారు రామాయణాన్ని. దశరథునికి పుత్రసంతానం కల్గిన విధము తెలుసుకుంటారు. దశరథునికి ఉన్న శాపాన్ని తెలుసుకుంటారు. | • దశరథుడు, కౌశల్య, సముత్ర, కైకేయి, వాల్మీకి తాటకి ఋష్యశృంగుడు, బ్రహ్మవరం, రావణుడు, వశిష్ఠుడు, జనపదాలు, ఉత్తమగతులు మొదలైన వాటి గురించి సమగ్రంగా అంతర్జాలం క్యూఆర్‌కోడ్ ద్వారా తెలుసుకోగలుగుతారు. |

**విషయం : తెలుగు ఉపవాచకం**

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 2 | **భగీరథవృత్తాంతం**<br>• గౌతమ మహర్షి, అహల్యాల వృత్తాంతం అహల్యకు శాప విముక్తి మిథిలా నగర రాజు జనకుడు శివధనస్సు చరిత్రను వివరించటం. శివధనస్సును రాముడు ఎక్కుబెట్టడం సీత, ఊర్మిళ, మాండవి, శ్రు తకీర్తులను రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులకు ఇచ్చి వివాహం జరపటం, పరశురామాగమనం రాముడు వైష్ణవధనుస్సు ఎక్కుపెట్టడం అయోధ్యకు చేరుకొనటం. | | • అతిథి దేవోభవ వివరణ, దశరథుడు ఆడిన మాటను చివరకు నిలబెట్టుకొనుట. రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట వెళ్ళటం. బల, అతిబల విద్యలు తెలుపుట. రాముని గురుసేవ విశ్వామిత్రుని మేలుకొలుపు.<br>• రామ లక్ష్మణుల ప్రయాణం, విశ్వామిత్రుని ఆజ్ఞచే రాముడు తాటకిని వధించటం, యాగ సంరక్షణకై మారీచుని 'శీతేషువు'తో నూరుయోజనాల దూరం విసిరిగొట్టటం ఆగ్నేయాస్త్రంతో సూజీరాహుని చంపటం, యజ్ఞం పూర్తి చేయడం. మిథిలానగరానికి బయలు దేరటం, భగీరథుని వృత్తాంతం, అహల్యశాప విమోచనంమిథిలా నగరానికి చేరటం, జనకుడు సివధనస్సు తెప్పించటం రాముడు విల్లు ఎక్కుపెట్టడం, సీత ఊర్మిళ, మాండవి, ప్రతకేర్తులతో రామలక్ష్మణభరత శత్రుఘ్నులకు వివాహం, పరశురాముని ఓడించడం, అయోధ్యకు చేరటం తెలపవలసినవి. | • శివధనుర్భంగాన్ని వివరించగలుగుతారు.<br>• తాటకి మరణ వృత్తాంతం సరైనదో కాదో నిర్ణయించగలుగుతారు. భగీరథుని ప్రయత్నం జాతీయాన్ని గుర్తించగలుగుతారు. విశ్వామిత్రుడు – రామలక్ష్మణుల ద్వారా గురుశిష్యుల సంబంధం ఎలా ఉండాలో తెలుసుకుంటారు. | • తాటకి మరణ వృత్తాంతాన్ని పూర్తిగ అంర్జాలం ద్వారా తెలుసుకుంటారు. బాలకాండపై పూర్తి సమాచారము సేకరించగలుగుతారు. భగీరధుడు గంగను భూమి పైకి తీసుకువచ్చిన విధానాన్ని తెలుసుకుంటారు. జవాబు రాయగలుగుతారు. |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 3 | **పాఠం పేరు అయోధ్యకాండ**<br>• వ్యక్తికరణ - సృజనాత్మకత - సీతరామలక్ష్మణులు వనవాసానికి వెళ్ళటం. భరతుని పాదుకాపట్టాభిషేకం. సివధనుర్భంగం. ఉత్తన విద్యార్థి లక్షణం. శ్రీరామ వనవాసానికి కారణాలు. ముఖ్యపాత్రలు వాటి స్వభావాలు. (ముఖ్య) కైక, మంథర, భరతులు, జాతీయాలు, భగీరథ ప్రయత్నం. నీవైతే ఏమిగ్రహించావు సంఘటనాక్రమం | | • సీతారామలక్ష్మణులు అయోధ్యను వీడి, చిత్రకూటం చేరిన వృత్తాంతం చెప్పించుట. భరతుని పాదుకాపట్టాభిషేకం గూర్చి చెప్పించుట శ్రీరాముడు శివధనస్సు విరిచిన విధము చెప్పించుట.<br>• ఉత్తమ విద్యార్థుల లక్షణాన్ని చెప్పించటం, సమర్థవంతంగా చెప్పించడం. రాముని వనవాసానికి కారణాలు చెప్పించటం. కైక, మంథర, భరతుల స్వభావాలు చెప్పించడం. భగీరథప్రయత్నం గూర్చి చెప్పించటం. రాముణ్ణి వదిలి నేను ఒక్కక్షణమైన ఉండలేనన్న దశరథుని మాటలను బట్టి విద్యార్థి గ్రహించిన విషయాన్ని చెప్పించటం. | • సీతారామలక్ష్మణులు చిత్రకుంటం చేరుటను రాయగలుగును.<br>• పాదుకా పట్టాభిషేకం గూర్చి రాయగలుగును.<br>• కైక, మంథరల స్వభావాలు రాయును.<br>• భగీరథప్రయత్నం జాతీయాన్ని వివరిస్తూ రాయును.<br>• దశరథునికి రాముడిపై ఉ న్న ప్రేమను గ్రహించిన విషయముగ రాయగలుగును. | • శ్రీరాముడు శివధనస్సు విరిచిన ఘట్టాన్ని రాయగలుగును.<br>• ఉత్తమ విద్యార్థి లక్షణాన్ని చెప్పి దానిని సమర్థిస్తూ రాయడం<br>• శ్రీరాముని వనవాస కారణాలు రాయును. భరతుని స్వభావం రాయును. |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • సంఘటనాక్రమం<br><br>• వాక్యాలు ఏకాండకు సంబందించినవి గుర్తింప చేయుట. | | • మారులేకుండ స్వర్గసుఖాలు లబించినా ఇష్టపడను అని చెప్పిన సీత మాటలచే విద్యార్థి గ్రహించిన విషయం చెప్పించడం కఠిన శిల కన్నీటికి కరుగుతుందా కైక మారలేదు అన్న కవి మాటలను బట్టి గ్రహించిన విషయం చెప్పించటం.<br>• శ్రీరాముణిని తోడ్కొని రావలసిందిగా కైకేయి సుమంత్రుని ఆజ్ఞాపించింది.<br>• తనకు రాజ్యమైన వనవాసమైన సమానమేనని ప్రకటించాడు శ్రీరాముడు. దశరధుడు శ్రీరామ పట్టాభిషేకవార్తను తెలపటానికి కైకేయి వద్దకు వచ్చాడు. ఈ శ్రీరాముని మాటలు విన్న దశరధుడు, శోకభారంతో స్పృహకోల్పోయాడు.<br>• కొన్ని వాక్యాలు చెప్పి అవి ఏ కాండకు చెందినవో చెప్పించటం. | • కైక మనప్రవృత్తిని విపులముగ రాయగలుగును.<br>• అయోద్యాకాండ చదివి ఉండటం వలన వాక్యాలను వరుసక్రమంలో రాయగలుగును.<br>• అయోధ్యాకాండకు చెందిన వాక్యాలను గుర్తించును. | • సీత మాటలను బట్టి వనవాస అంతరార్థమును గ్రహించి రాయును. |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • లఘుప్రశ్నలు | | • ఈ క్రింది ప్రశ్నలకు లఘు సమాధానములిమ్ము.<br>• విరాధుని పూర్వకథను తెలుపండి. జటాయువు దశరథుల బంధము తెలుపండి. మారీచుని హితబోధను తెలపండి.<br>• ఈ కింది కొన్ని వాక్యములు చెప్పి అవి ఏ కాండకు చెందినవో గుర్తింపచేయుట.<br>• మూర్ఖులకు హితబోధలు చెవికెక్కవు.<br>• ఈ వార్త అకంప నుండి వేగంగ లంకకు చేరింది.<br>• లక్ష్మణుడు అది మాయా మృగమే నని నిస్సంశయంగా పలికాడు. | • విరాధుని పూర్వకథను రాయగల్గును. జటాయువు దశరథుల మైత్రిని రాయగల్గును. మారీచుడు రావణునికై చేసిన హితబోధను రాయగలుగును.<br>• ఈ వాక్యము అరణ్య కాండకు చెందినది<br>• ఈ వాక్యము అరణ్యకాండకు చెందినది<br>• ఈ వాక్యము అరణ్యకాండకు చెందినది. | |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 4 | **పాఠం పేరు అరణ్యకాండ**<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకత– సీతారాములు పంచవటిని చేరటం, సీతాపహరాకాలు, రామ లక్ష్మణులు, సీతను వేదకుతూ పంపా సరస్సు చేరటంను చెప్పించటం.<br>• పాత్రస్వభావాలు సీత, మారీచుడు, రావణుడు. స్వభావాలను చెప్పించటం.<br>• చదివిన / విన్న వాక్యాలను బట్టి విద్యార్థులు గ్రహించిన విషయాలను చెప్పించటం. | | • సీతారామలక్ష్మణులు పంచవటి ప్రాంతాన్ని చేరిన విధమును చెప్పించటం. సీతా హహరణమును చెప్పించటం. రామ లక్ష్మణులు సీతను వెదకుతూ పంపా సరస్సుకు చేరటంను చెప్పించడం.<br>• సీతాపహరణం జరగడాన్ని గల పరిస్థితులను విశ్లేషించండి. జవాబును చెప్పించడం.<br>• సీత మారీచుడు, రావణుల స్వభావములను వివరించడం.<br>• జటాయువు వృత్తాంతమును చెప్పించటం. ఒకటి రెండు వాక్యాలు చెప్పి వాటి ద్వారా విద్యార్థులు గ్రహించిన విషయాలను చెప్పించడం.<br>• నీ చేతిలో చావడం కన్నా శ్రీరాముని చేతిలో చావడమే నయం అన్న మారీచుని మాటలను బట్టి గ్రహించిన విషయాలు చెప్పించడం. | • సీతారామలక్ష్మణులు పంచవటిని చేరిన విధానాన్ని రాయడం.<br>• సీతాపహరణము గూర్చి వివరముగ రాయగలుగును. రామ లక్ష్మణులు సీతాన్వేషణ చేస్తూ పంపా సరస్సుకు చేరటంను వివరముగా రాయగలుగును.<br>• సీత, మారీచ స్వభావములు రాయగలుగును.<br>• జటాయువు వృత్తాంతం పూర్తిగ రాయగలుగును.<br>• మారీచుని మాటల ద్వారా గ్రహించిన మాటలను రాయగలుగును. | • సీతా రామ లక్ష్మణులు పంచవటి ప్రాంతాన్ని చేరిన విధము రాయగలుగును.<br>• సీతాహరణం జరగడానికి గల కారణాలను వివరించి రాయును.<br>• రావణుని స్వభావం రాయగలుగును? |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • సంఘటనాక్రమం, సంఘటనలను (వరుస క్రమంలో తెల్పి) చెప్పిన వాటిని వరుసక్రమంలో చెప్పించుట. | | • మహాత్ములారా మీరు నన్ను ఆజ్ఞాపించాలి. అన్నీ రాముని మాటలను బట్టి గ్రహించిన విషయాలను చెప్పించడం. నన్ను అపహరించి నీ చావును నీవే కొన్ని తెచ్చుకోకు అన్న మాటలను విద్యార్థులు గ్రహించిన విషయాలు చెప్పించడం.<br>• సంఘటనలను తెల్పి వాటిని వరుసక్రమంలో చెప్పించుట.<br>• అయ్యో సీతా! అయ్యో లక్ష్మణ అని బిగ్గరగా అరుస్తే ప్రాణాలు విడిచాడు.<br>• జటాయువు రావణున్ని ఎదిరించాడు. ఇద్దరి మధ్య పోరు హోరా హోరీగా సాగింది.<br>• రావణుడు అదే అదనుగా సన్యాసివేషంలో సీత సమక్షంలోకి వచ్చాడు.<br>• నన్ను అపహరించిన నీ చావు నీవె కొచ్చు తెచ్చుకోకని హెచ్చరించింది. | • రాముని మంటలు విన్న విద్యార్థులు గ్రహించిన విషయాలను రాయగలుగును.<br>• అరణ్యకాండను చదివి ఉన్నందున సంఘటనలను వరుస క్రమంలో చేర్చును.<br>• అయ్యో సీతా! అయ్యో లక్ష్మణ అని బిగ్గరగా అరుస్తూ ప్రాణాలు విడిచాడు.<br>• రావణుడు అదే అదనుగా సన్యాసి వేషంలో సీత సమక్షంలోకి వచ్చాడు.<br>• నన్ను అపహరించి నీ చావును కొని తెచ్చుకోవద్దు.<br>• జటాయువు రావణుని ఎదించాడు. ఇద్దరి మధ్య పోరు హోరా హోరిగ సాగింది. | • సీత అన్న మాటలను తాము గ్రహించిన విషయాలను రాయగలుగును. |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 5 | **పాఠం పేరు కిష్కిందకాండ**<br>• పాత్రస్వభావాలు – పాత్రలు చెప్పిన దానిని బట్టి నీవు గ్రహించిన దానిని చెప్పటం. | | • విరాధుడు, కబంధుడు, అంగదుడు, ఆంజనేయుడు, వాలి, సుగ్రీవ, త్రిజట స్వభావములు చెప్పించటం. అన్నా కాలి అందెలు మాత్రం మా వదినె గారివే అన్న లక్ష్మణుని మాటలను బట్టి విద్యార్థి గ్రహించిన దానిని చెప్పించటం.<br>• ఉపకారం జరగడమే మిత్రుని వల్ల ఫలం అన్న రాముని మాటల వల్ల విద్యార్థి గ్రహించిన దానిని చెప్పించటం వాలి తన మెడలోని దివ్య సువర్ణమాలను సుగ్రీవునికి ఇచ్చాడు. దీనిని బట్టి విద్యార్థి గ్రహించిన విషయం చెప్పించడం. | • ఆంజనేయుడు, సుగ్రీవుని స్వభావములు రాయ గలుగును.<br>• లక్ష్మణుని మాటల అంతరార్థం గ్రహించి రాయగలుగును.<br>• రాముని మాటలు అంతరార్థము రాయ గలుగును.<br>• వాలి దివ్యసువర్ణమాల సుగ్రీవునికివ్వడంలో అంతరార్థం గ్రహించి రాయును. | • విరాదుడు, కబంధుడు, వాలి, సుగ్రీవ, త్రిజట స్వభావములు రాయగలుగును. |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • లఘు ప్రశ్నలు | | • మాటకున్న శక్తి ఎటువంటిదో చెప్పించడం.<br>• ఎడమకన్ను అదరటం ద్వారా స్త్రీ, పురుషులకు ఇచ్చే సూచనను చెప్పించడం.<br>• మతంగ ముని శాపమును చెప్పించడం. | • మాటకున్న శక్తిని కిష్కిందకాండ ద్వారా గ్రహించి రాయును.<br>• ఎడమ కన్ను అదరటం వలన స్త్రీకి శుభాన్ని, పురుషునికి అశుభాన్ని సూచిస్తుందని రాయగలుగును. | • మతంగముని వాలికి ఇచ్చిన శాపం 'ఋష్య మూక పర్వతం మీద కాలు పెడితే మరనిస్తావని రాయగలుగును. |
| | • వ్యాసరూప ప్రశ్నలు | | • వాలి, సుగ్రీవుల విరోధమును చెప్పించడం.<br>• రామ సుగ్రీవుల మైత్రిని చెప్పించటం.<br>• హనుమ సీతాన్వేషణకై బయలు దేరిన విధమును చెప్పించుట.<br>• వాలి, సుగ్రీవుల యుద్ధాన్ని చెప్పించటం, వాలివ్యధ న్యాయమా? కాదా? అని చెప్పించటం. | • వాలి సుగ్రీవుల విరోధం రాయగలుగును. రామ సుగ్రీవుల మైత్రిని రాయగలుగును. హనుమ సీతాన్వేషణ చేసిన విధమును రాయగలుగును. | • వాలి సుగ్రీవుల యుద్ధం అది న్యాయమా? కాదా అనునది రాయగలుగును. |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • జాతీయాలు<br>• వాక్యాల గుర్తింపు | | • సుగ్రీవాజ్ఞ సదర్భము చెప్పించటం. సరైన ప్రేరణ దొరికితే ప్రతి వాకిలోని శక్తి వెలికి వస్తుంది.<br>• శ్రీరాముని దయవల్లనే తానీ స్థితిలో ఉన్నాని కృతజ్ఞత ప్రకటించాడు సుగ్రీవుడు. | • సందర్భం, అర్థం, రాగులును. కిష్కింధాకాండ అని రాయగలుగును. | • విరాదుడు, కబంధుడు, వాలి, సుగ్రీవ, త్రిజట స్వభావములు రాయగలుగును. |
| | • సంఘటనాక్రమం | | • నేను మేరు పర్వతాన్ని అవలీలగా చుట్టగలను<br>• రావణుడు సీతను తీసుకెళ్ళింది దక్షిణానికి.<br>• వాలి సుగ్రీవుల పోరు తీవ్రంగా సాగుతున్నది.<br>• హనుమ మాట్లాడిన తీరు చూస్తే చంపడానికి కత్తి ఎత్తిన శత్రువుకు కూడ చేతులురావు. | • వరుసక్రమాన్ని గుర్తించి రాయగలుగును. | |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 6 | **పాఠం పేరు సుందరకాండ**<br>• వ్యక్తీకరణం – సృజనాత్మకత హనుమ సీతను చూసి మాట్లాడిన విధము, హనుమ లంకను చేరుట, సీత జాడను రామునికి తెలిపిన హనుమ గూర్చి, హనుమ, సీతల సంభాషణ ద్వారా వారి స్వభావాసు, లంకా దహనం గూర్చి చెప్పించుట.<br>• ముఖ్యపాత్రలు వాటి స్వభావాలు<br>• జాతీయాలు – అగస్త్య సంఘటనాక్రమం | | • వ్యక్తీకరణ – సృజనాత్మకత, హనుమ లంకకు చేరిన విధము చెప్పించుట, హనుమ సీతతో మాట్లాడిన విధము చెప్పించుట. హనుమ సీతజాడను రామునికి చెప్పిన విధము చెప్పించుట.<br>• లంకాదహనాన్ని గూర్చి చెప్పించుట.<br>• మైనాకుడు, త్రిజట, జంబు మాలిని, అక్షకుమారుడు, పాత్రస్వభావాలను చెప్పించుట.<br>• వివిధ సంఘటనలను వరుసక్రమంలో చెప్పించుట.<br>• ఇదంతా శుభసూచకంగా భావించాడు సుగ్రీవుడు.<br>• సముద్రం మధ్య ఒక పర్వతం మీద సీత కూర్చొని ఉండడం చూసాను.<br>• అణువణును వెదికాడు హనుమ.<br>• సింహిక అనే రాక్షసి హనుమను మింగాలని చూసింది. | • వ్యక్తీకరణ – సృజనాత్మకత హనుమ లంకకు చేరిన విధము రాయగలుగును.<br>• హనుమ సీతను గూర్చి రామునితో చెప్పిన విధం రాయగలుగును. లంకాదహనం గూర్చి రాయగలుగును.<br>• మైనాకుడు, త్రిజట స్వభావాలను రాయగలుగును.<br>• సింహిక అనే రాక్షసి హనుమను మింగాలని చూసింది.<br>• అణువణువున వేదికాడు హనుమ.<br>• సముద్రం మధ్య ఒక పర్వతం మీద సీత కూర్చొని ఉండడం చూసాను.<br>• ఇదంతా శు భసూచకంగా భావించాడు సుగ్రీవుడు. | • హనుమ సీతతో మాట్లాడిన విధమురాయగల్గును.<br>• జంబు మాలిని, అక్షకు మారుడు స్వభావములను రాయగలుగును. |

**విషయం : తెలుగు ఉపవాచకం**

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • లఘు ప్రశ్నలు | | • లఘుప్రశ్నలు<br>• మైనాకుని అతిధ్యం తెల్పుము.<br>• సీతను హనుమ ఎలా గుర్తు పట్టాడు?<br>• సీతా రావణునితో ఏమని తేల్చి చెప్పింది. | • మైనాకుని అతిధ్యము రాయగలుగును. హనుమ సేతును గుర్తించిన విధము రాయును. | • సీత తేల్చి చెప్పుటను రాయగలుగును. ఈ వాక్యము సుందరకాండకు చెందినదని రాయును. |
| | • వాక్యాలు గుర్తింప చేయుట | | 1. ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ సీతకు శుభశకునాలు తోచాయి.<br>2. హనుమంతుడు విశ్వరూపం ప్రదర్శించాడు.<br>3. రామ కథాగానమే సరైన మార్గమని ఎంచుకున్నాడు. | • సుందరకాండకు చెందిన వాక్యమని రాయును.<br>• వాక్యం సుందరకాండకు చెందినదని రాయను | |
| | • మాటలను బట్టి నీవేమి గ్రహించావు. | | 1. నీ ఆదరపూర్వక మాటలకు తృప్తిపడ్డాను. ఆతిధ్యం అందుకున్నట్లే భావించు అన్న హనుమ మాటలను బట్టి నీవేమి గ్రహించావు.<br>2. చచ్చి సాధించేది ఏమిటి అన్న హనుమ మాటలను బట్టి నీవేమి గ్రహించావు?<br>3. శ్రీరాముడికి దూరమై బతకడం కన్నా శరీరాన్ని విడవడమే మేలు అన్న సీత మాటలను బట్టి నీవేమి గ్రహించావు. | • హనుమ మాటలకు తాను గ్రహించిన విషయాలు రాయగలుగును.<br>• హనుమ మాటను బట్టి గ్రహించిన విషయాలు రాయగలుగును. | • సీత అన్న మాటలకి తాను గ్రహించిన విషయాలు రాయగలుగును. |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 7 | **పాఠం పేరు యుద్ధకాండ**<br>• వ్యక్తీకికరణ - సృజనాత్మకత<br>• లఘుప్రశ్నలు<br>• వ్యాసరూప ప్రశ్నలు<br>• పాత్రస్వభావాలు | | • లఘుప్రశ్నలు<br>1. ఉత్తమ సేవకుని గూర్చి చెప్పించటం<br>2. చెవిటి వాని ముందు శంఖమూదినట్లయిన హితబోధను చెప్పించటం.<br>3. సుగ్రీవుని రావణుడు గర్జించిన విధము చెప్పించడం<br>1. వానరసైన్యం లంకను చేరిన విధము చెప్పించటం.<br>2. రామ రావణ యుద్ధాన్ని వర్ణించి చెప్పించటం<br>3. శ్రీరామ రాజ్యాన్ని గురించి చెప్పించడం.<br>4. సేతువు నిర్మాణం గూర్చి చెప్పించటం<br>• విభీషణుడు, కుంభకర్ణుడు, ఇంద్రజిత్తు స్వభావాలను చెప్పించడం. | • ఉత్తమ సేవకుని గూర్చి రాయగలుగును.<br>• విభీషణుని హితబోధను రాయగలుగును.<br>• రావణ గర్జనను రాయగలుగును.<br>• రామరావణయుద్ధాన్ని రాయగలుగును.<br>• సేత నిర్మాణం గూర్చి రాయగలుగును.<br>• ఇంద్రజిత్తు, విభీషణుడు స్వభావములు రాయగలుగును. | • వానర సైన్యం లంకను చేరుటను రాయగలుగును.<br>• శ్రీరామ రాజ్యాన్ని గురించి రాయగలుగును.<br>• కుంభకర్ణుని స్వభావం రాయగలుగును. |

విషయం : తెలుగు ఉపవాచకం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | సొంతంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • జాతీయాలు<br><br>• వాక్యాల అంతరార్థం గ్రహింప చేయుట<br><br>• వాక్యాల గుర్తింపు. | | • చెవిటివాని ముందు శంఖం ఊదినట్లునకు సందర్భం చెప్పించటం.<br>1. నీవు యుద్ధంలో అలసిపోయావు. సేద దీర్చుకానిరా అన్న రాముని మాటలు నుండి గ్రహించిన విషయాన్ని చెప్పించటం.<br>2. వానరా! భళా! నాకు శత్రువువే అయినా, నీ శక్తిని మెచ్చుకుంటున్నాను అన్న రావణుని మాటల అంతరార్థాన్ని చెప్పించటం.<br>3. సీతను రామునికి అప్పగించడమే అన్ని విధాల మంచిది అన్న విభీషణుని మాటల అంతర్థాన్ని చెప్పించడం.<br>1. అన్నా! అనవసరంగా కోపించడం మంచిది కాదు. అది ధర్మానికి ఆటంకమౌతుంది.<br>2. శ్రీరాముడు సుగ్రీవుణ్ణి సున్నితంగా మందలించాడు.<br>3. రామ లక్ష్మణులు నాగాస్త్ర ప్రభావం నుండి విముక్తులైనారు.<br>1. యుద్ధ స్ఫూర్తిని చాటడం రావణుడు<br>2. రామరాజ్యం అన్న మాట ఆదర్శమై నిలిచింది.<br>3. వ్యక్తులు జీవించి ఉన్నంత వరకే వైరముండాలి<br>4. నలుడు శిల్పకళా నిపుణుడు | • సందర్భముగ రాయగలుగును<br><br>• రాముని మాటల అంతరార్థము రాయగలుగును.<br><br>• విభీషణుని మాటల అంతరార్థాన్ని రాయగలగును.<br><br>• యుద్ధకాండకు చెందిన వాక్యము అని రాయగలగును<br>• ఈ వాక్యము యుద్ధకాండకు చెందినదిగా రాయగలుగును.<br>• వరుసక్రమంలో సంఘటనలను రాయగలుగును. | • రావణుని మాటల అంతరార్థము రాయగలుగును.<br><br>• ఈ వాక్యం యుద్ధకాండకు చెందినది రాయగలుగును. |